# చిరిగిపో

కుమారి ఎం. జానకీరాణి

టేబిలులాంపువంక ఒక్కక్షణం నిశ్చలంగా చూసి, కలంతీసి వ్రాయడ మారంభించింది విమల. నల్లని కలం, స్వచ్ఛంగా తెల్లగావున్న కాగితాలమీద నాట్యం చేస్తోంది. బారులు తీర్చిన అక్షరాలు, వంపులతో, అందంగా భావాన్ని పలుకుతో నిల్చుంటున్నాయి. గడియారం పన్నెండుకొట్టేవరకు వ్రాసి, కలం మూసేసింది ఆమె.

కాగితాలన్నీ తిరగేసి, అంకెలువేసి, 40 అనుకుని తృప్తిగా వూపిరి విడిచింది. ఆకాగితాలకి పదిలంగా క్లిప్పు పెట్టి, రంగుపూల పేపరు వెయిటు వుంచి లేచింది. మంచంమీద పడుకుని రగ్గు కప్పుకున్న దన్నమాటేకానీ రెప్పలు మూతపడటం లేదు. కథలోని ప్రమీల, శంకరం, ఆ ప్రణయం అన్నీ మనస్సులోకి వస్తున్నాయి. జాలువారుతూ వచ్చింది ఆకల్పన. ఇంతకాలం తను వ్రాసిన కథలన్నీ ఒకయెత్తు—ఇదొక్కటే ఒకెత్తు. భర్తకి మాటవైనా చేయకుండా వ్రాయడం యిదే మొదటిసారి. ఏమంటాడు, అతను చదివి?

గడియారం అరగంట కొట్టింది. విమలలేచి కూర్చుంది ప్రక్కమీద. ఆనందరావు వూపిరి వినిపిస్తోంది ఆ నిశ్శబ్దతని చీల్చుకుని.

లేచి, మళ్ళీ దీపం వేసుకుని, తన కథనితీసి చదవడ మారంభించింది. ఒక్కొక్క పేజీ త్రిప్పుతున్నకొద్దీ ఆమెలో ఆవేశం ఎక్కువైంది. "ఎప్పుడైనా వ్రాశానా యిల్లా?" అనుకుంది. "ఎప్పుడైనా వ్రాస్తానా యిల్లాగా?" అనుకుంది. ఆవేశంతో ఆమెకళ్ళు చెమర్చాయి.

తలత్రిప్పి చూసింది. ఆనందరావు కళ్లు తెరచుకుని నవ్వుతున్నాడు. "ఏమిటి విమలా అర్ధరాత్రి వేళ? ఏమి వ్రాశావు?" అన్నాడు.

విమల సిగ్గుపడింది. "కథ వ్రాశాను చూడరూ?" కాగితాలు చేత్తో పుచ్చుకుని లేచింది.

"ఒంటిగంటైంది. ఇప్పుడేమిటి? తెల్లారి చూస్తాను. కోపం రాకూడదు. చూడు, రేపొద్దున్నే చదువుతాను" అని అతను లేచి కూర్చున్నాడు.

విమల పెదిమలు బిగించుకుని, లేచి తనమంచంమీదకు వెళ్లి పోయింది. "అల్లాగే—వద్దు. మీరు చూడక్కర్లేదు." అని కాగితాలు తన దిండుక్రింద పెట్టుకుంది.

ఆనందరావు నవ్వుతూ మళ్ళీ పడుకున్నాడు. "ఇప్పుడు చదివావనుకో నేను. నాకేమీ అర్థంకాదు. అందులోను నువ్వు ఒలకబోసిన ముత్యాలు, ఏరుకుని చదివేసరికి దానిలోని భావం అందకుండా పోతుంది."

విమలకి తన దస్తూరీని ఎవరైనా ఆక్షేపిస్తే అందులోనూ భర్త ఆక్షేపిస్తే మరీకోపం. తన అక్షరాలు భావాలు పలుకుతాయని అంటుంది విమల.

"నిజమేపాపం, భగవంతుడు మీకిచ్చినట్లుగా అందరికీ యివ్వడుగా ముత్యాలకోవలాంటి దస్తూరి?" ఆమెకు తెలుసు దస్తూరీ భగవంతుడు యిచ్చింది కాదని.

"అది నిజమే అనుకో, ఒకవేళ నాకు అర్థమైందే అనుకో. నేను మెచ్చుకోలేను. సగముయ్యేసరికి ఆవులింతలు వస్తాయి, నా ఎదురుగా తిన్నకి నిలబడిన ముద్దాయిలాగా నువ్వు కూర్చుంటే





నవ్వొస్తుంది. ఎర్రగావున్న నీ కనురెప్పలు..."

విమల కిల్లాటివన్నీ అలవాటే. "బస్ నాకు నిద్రొస్తోంది" అన్నది.

"గుడ్ నైట్" అన్నాడు ఆనందరావు. పది నిముషాల్లో అతను బరువుగా వూపిరి తీసుకోవడం వినిపించింది విమలకి. "హుఁ!" అనుకుని కిటికీలోంచి నక్షత్రాలు చూస్తూ పడుకుంది ఆమె.

తెల్లారి కాఫీ కప్పుతోపాటు కాగితాలు అందుకున్నాడు ఆనందరావు. "ప్రమీలాదేవి ప్రణయగాథ! ఏమిటిల్లా పోయింది మనస్సు?" అన్నాడతను. విమల తనకేమీ సంబంధించనట్లు అవతలికి వెళ్ళిపోయింది కానీ ఐదేసి నిముషాల కొకమాటు తెరలోంచి చూస్తూనే వున్నది ఆమె.

ఆనందరావు వ్రేళ్ళమధ్య సిగరెట్టు అల్లా కాలుతూనే వుంది. ఆ పొగ వుంగరాలుగా పైకి పోతోంది. అతనికళ్ళు తదేకంగా చూస్తున్నాయి. అతను మునివ్రేళ్ళతో ఒక్కొక్క కాగితం త్రిప్పుతుంటే విమల మనస్సులో ఆందోళన, సంతృప్తి, లజ్జ ముప్పిరిగొంటున్నాయి.

కథలో ప్రమీల ప్రణయాంకురం, శంకరాన్ని మొదట్లో నిర్లక్ష్యం చేసి, తరువాత అతన్నే ఆమోదించడం, అతని కాఠిన్యం ప్రేమే ద్వేషంగా మారడం, ప్రమీల ఆత్మహత్య—'ఎంత చక్కగానో వుంది ఆ కల్పన. ఆ భావ, ఆ వాక్యాల పొందిక-అన్నీ విశిష్టంగా వున్నాయి,' అనుకుంది విమల.

వక్కపొడి భరిణె తెచ్చి, బల్లమీదపెట్టి, ఎదురుగా కూర్చుంది విమల. ఆనందరావు కళ్లు ఎత్తలేదు. నిశ్చలంగా చదువుతున్నాడు. ఒక్క నిముషం కూర్చుని, వెంటనే లేచింది విమల. ఆమె కేమిటో తోచడం లేదు.

'ఎంతబాగున్నదీ విమలా!' అని అతను తనను కళ్ళతో, మనస్సులో మెచ్చుకుంటాడనీ-ఆ సమయంలో తన బుగ్గలమీదనుంచి కంఠంవరకు ప్రాకి, కనురెప్పల్లో తేలియాడే అరుణకాంతులను తలచుకుని, తలచుకుని—ఆమె కేమిటో తోచడం లేదు.

తోటలోకి వెళ్లింది. మంచుతో నిండిన గులాబీలు, పారిజాతాలు అన్నీ చూస్తుంటే వినూత్నమై, సహజమైన తనకథే జ్ఞాపకమొచ్చింది ఆమెకి.

భర్త అడుగులసవ్వడి, 'విమలా!' అన్న అతని మధురమైన పిలుపు ఒక్కసారే వినిపించాయి. పాడుకుంటూ వచ్చి ఎదురుగా నిలబడ్డాడు అతను.

"ఏమిటి దేవిగారి ఆజ్ఞ? టిఫిను ఏమిటి యివాళ్ళ? షికారు ఎక్కడికి? సాయంకాలం ప్రోగ్రాము ఏమిటి?" విమలహతాశురాలయింది. చిన్నగా నవ్వింది. "ఏముంది? సాయంకాలం ఏంచేయాలో భోజనాల తర్వాత ఆలోచిద్దాం." ఆనందరావు నవ్వుకుంటూనే నాలుగు పారిజాతాలు ఏరుకున్నాడు.

"మరి ప్రస్తుతానికి యీ పవిత్రపాద పీఠసన్నిధిని కూర్చోమని సెలవా?"

విమల తిన్నెమీదనుంచి లేచి "ఇల్లా కూర్చోండి." అన్నది.

"అన్నట్లు చూడు, మీ అమ్మగారు ఎప్పుడు వస్తున్నారు? ఉత్తరం రాలేదూ?" అని ప్రశ్నించాడు ఆనందరావు.

విమలకి దుఃఖం రావటం లేదు కానీ— "ఉత్తరం రాలేదు. నాకు పనుంది." అంటూ లోపలికి వెళ్ళింది—ఆనందరావు తనమీదకి ఎసరిన పారిజాతాలనైనా లెక్క చేయకుండా.

మధ్యాహ్నం భోజనాలు కాగానే నిద్రపోయాడు ఆనందరావు. నాల్గుగంటలకి లేచి, ఒక తీపి, కారం తిని, టీ త్రాగాడు. పేము కుర్చీ మల్లెపందిరిదగ్గరికి యీడ్చుకుని పేపరు పుచ్చుకున్నాడు.

# ★ చిరిగిపోయిన కథ ★

విమల దగ్గర్లోనే మరో కుర్చీలో కూర్చుంది. "చెప్పండి." అన్నది. వెంటనే నాలిక్కరుచుకుంది ఎందుకడిగానా అని. "ఏమిటి చెప్పాలి!" పరధ్యానంగా అన్నాడు ఆనందరావు. ఏమంత శ్రావ్యంగా లేదు విమలకి యీ ప్రశ్న.

"ఎల్లావుంది నాకథ?"

ఆనందరావు మాట్లాడలేదు. జేబులో తడిమి సిగరెట్టు ప్యాకెట్టు తీసి సిగరెట్టు ముట్టించాడు. నీలిపొగల వేపు, నిమీలిత నేత్రాలతో చూశాడు. నుదుటిమీద పడిన అతని వెంట్రుకలు అందంగా వూగాయి గాలికి.

"ఏమిటంటావు?"

"ఏమీ లేదు."


## అమృతసంజీవినీ మాత్రలు

గర్భిణులు ప్రసవించువరకు సేవించిన సుఖప్రసవము, ఆరోగ్యసంతానము కలుగును. వేవిళ్లు, నిస్త్రాణ, పాలిపోవుట నివారించి ఉత్సాహము, నరముల పటుత్వము కలుగజేయును. నెలకు రు 3.

## ఉదరాంతకి

చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు సమస్త అనాసలు నివారించును. అజీర్ణము, కడుపుబ్బరము, ముక్కుచు విరేచనముకుట నివారించి, బలము, రక్తవృద్ధి కలిగించును. నెలకు రు 2.

## బాలాజీర్ణవటి

8 సం॥లు దాటిన పిల్లలకు తరచు కలుగు అజీర్ణము, కడుపుబ్బరము, నీళ్ళ విరేచనములు తెల్లగా పాలిపోవుట, క్రమముగా కృశించుట హరించి రక్తవృద్ధి, బలము కలిగించును. నెలకు రు 1.

## శతమూలికాది లేహ్యము

ఇది సుఖ మేహ వ్యాధులు, ఎరుపు, తెలుపుమచ్చలు, బగ్గెలుమాన్పి రక్తము వృద్ధిపరచి బలము, నరముల పటుత్వము కలిగించును. స్త్రీలఋతుబాధలు, అమిత నొప్పి నివారించి తప్పక సంతానము కలుగజేయును. లోహాభ్రకసింధూరముతో తు. 40 రు 18.

## శ్రీ భుజంగరావైద్యశాల,

తాళ్ళరేవు, తూర్పుగోదావరి.


"నీ కథ కాదూ? ఊఁ. బాగుండలేదు."

విమల పలకలేదు. ఊపిరి కూడా తీసుకోలేదు. ఏమిటో యిది. పరిహాసం కాబోలు–నీరసంగా నవ్వి "అల్లాగా?" అన్నది.

"నిజం విమలా, ఏమీ బాగుండలేదు. నీ కథవస్తువు మంచిది, పాత్రలు మంచివి, నువ్వు వ్రాసిన భాషకూడా మంచిదే. కానీ నువ్వు సృష్టించిన ఆ సన్నివేశాలు; సంభాషణలు నిజమయ్యే అవకాశం లేదు. ఏదో కృత్రిమత్వం వుంది. అసహజత్వంతో నువ్వు పాఠకుణ్ణి మెప్పించలేవు. మనుష్యులంతా నిజాలుగా మనకు సమీపమైన వాళ్ళుగా గోచరించాలి."

విమల నరాల పట్టు సడలి, మనస్సు, శరీరం పట్టుతప్పుతున్నట్లనిపించింది. వణికే తన వ్రేళ్లను చూసుకుంటూ కూర్చుంది ఆమె.

అదీకాక — నువ్వు కథని ఎక్కడ ప్రారంభించావు? ఎక్కడ పూర్తి చేశావు? ఎక్కడెక్కడ ఏ పాత్రని నిష్క్రమింప చేశావు? అతుకులు అతుకులుగా, అర్థంలేని ప్రారంభంతో అసంపూర్ణమైన ముగింపుతో వుంది నీకథ. నువ్వు మళ్ళీ వ్రాయాలి విమలా! ఆలోచించి ఆ పాత్రల్ని కథావస్తువును బాగా ఉపయోగించుకోవాలి ... ఏదీ నీ కాగితాలు తీసుకురా."

విమల లేవలేదు. అయిష్టంగా, చలించే కళ్ళతో చూసింది. "వద్దు." అన్నది తల వంచుకుని.

"అల్లా కాదు. తీసుకురా."

ఆమె మెల్లిగా లేచి, లోపలకు వెళ్ళి తన కథని తీసుకువచ్చింది, "చూడు విమలా, చూడాలి మరి. దీనికి రెట్టింపు కాగితాలు నువ్వు తలచుకుంటే, యింతకంటే చక్కని కథతో, గంటలో నింపివేయగలవు. చూడు – ఇది చింపేయి. వద్దు నీకీకథ, భ్రమలో పడకు విమలా, నామాట విని చింపేయి యీ కథని."

విమల మాట్లాడలేదు. ఆమెహృదయంలో కొంచెంబాధ — "వద్దండీ, నేను చింపను. దీన్నే మారుస్తాను మీరు చెప్పినట్లుగా"

"వద్దు విమలా, నామాట విను. అద్భుతమైన కథ వ్రాయగలవు నువ్వు. ఇది వుండగా మళ్ళీ నీవల్లకాదు వ్రాయడం. చింపేయి"

యాంత్రికంగా, ఆ నలభై కాగితాలని, రెండుగా, నాలుగుగా, ఎనిమిదిగా — ముక్కలుముక్కలుగా చింపేసింది విమల. ఆనందరావు చిన్నగా నవ్వి "చూడు, యివాళ్ళే వ్రాద్దువుగాని మళ్ళీ — నీకలానికి సాధ్యం

> హైదరాబాదు నవ్యసాహితీ సమితి పంచమ వార్షిక సమావేశం డిసెంబరు ఆఖరున జరిగినప్పుడు కుమారి జానకీరాణి తాను ప్రత్యేకించి వ్రాసిన ఈ కథానికను చదివి సదస్యులను ఆహ్లాదపరచింది. కథారచనలో కుమారి జానకీరాణి చాతుర్యం సచిత్ర వారపత్రిక పాఠకులకు తెలిసిందే. —సం]

కాని దేముంది?" అన్నాడు.

ఆరాత్రి నీరసంగా అనిపించింది ఆమెకి. మరురాత్రి తీరిక లేదు. మూడోనాడు కలం, కాగితాలు తీసుకుని కూర్చుంది. ఆనందరావు నిద్రపోయాడు పసిపిల్లాడిలాగా. అతను విమర్శకుడు — తను రచయిత్రి — అతను రచయిత ఐనప్పుడు తను విమర్శకురాలు కాదు. ఎందుకంటే అతన్ని ఆమోదించేలోకం తన విమర్శనని ఆమోదించదు.

కలం కాగితాలమీద నడుస్తోంది. నాట్యం చేయటంలేదు. తప్పటడుగులు వేస్తోంది. ఒక పేజీ వ్రాసి నిస్పృహతో చింపేసింది. మరో కాగితం, మరొక్క కాగితం — అన్నీ ముక్కలైనాయి. అసంతృప్తితో, బాధతో పడుకుంది ఆరాత్రి విమల.

* * *

ఆతర్వాత కొన్ని కథలు వ్రాసి పత్రికల్లో వేసింది విమల. 'ఈవిడ బాగా వ్రాస్తుందే' అనుకున్నారు ప్రజలు కొందరు. రెండేళ్ళు తిరిగేసరికి 'విమల అనే ఆవిడ చాలా బాగా వ్రాస్తుంది" అనుకున్నారు చాలామంది.

* * *

రాత్రి — సోఫాలో పడుకుని ఏదో పత్రిక తిరగేస్తోంది విమల. ప్రక్కగదిలోనుంచి "అక్బరు చక్రవర్తి చాలా గొప్పవాడు. ఆయన హిందూ ముస్లింలను సమానముగా..." వినిపిస్తోంది ఎనిమిదేళ్ళ పసికంఠం. ఆవులించి లేచికూర్చుంది విమల. గాలికి దీపాలు వూగిసలాడుతున్నాయి. కొంచెం చలిగా అనిపిస్తోంది. ఆయన ఇంకా రాలేదేం? అనుకుంటూ లేచి, గదిలోకి వెళ్ళింది విమల. బుల్లి మంచంమీద నాలుగేళ్ళ చిట్టి నిశ్శబ్దముగా నిద్ర పోతోంది — చేతిలోని ఆటబొమ్మతో. మెల్లిగా బొమ్మ తీసి వత్తిగిలించి పడుకోబెట్టి, రగ్గు కప్పింది విమల.

"బుజ్జీ, చాలమ్మా చదువు. రేపు చదువుకోవచ్చు." అని కొడుకుని కేకేసి, వంటింట్లోకి వెళ్ళిందో లేదో భర్త వచ్చిన అలికిడయింది. బుజ్జితో కబుర్లు చెబుతూ భోజనానికి వచ్చాడు ఆనందరావు.

పనులన్నీ అయ్యేసరికి నిద్ర వచ్చేసింది--

: అరే రాముా? మన చుట్టు గాలి ఏ దిక్కుగా వీస్తుందో తెలుసుకొనుటకేంచేయాలో చెప్ప?

కు: మా అన్నయ్య సిగరెట్టు తాగి పొగవదిలితే తెలుస్తుందన్నాడండి.

* * *

మే: పొగ త్రాగుట చాలా దురలవాటు. వంటిని చెరచును.

కు: మరి త్రాగేవాళ్లందరు పొగ మళ్లీ బయటవదిలేస్తారు కదండీ, తాగకుండా......

—కె. సర్వలక్ష్మి, రాజమండ్రి.

విమలకి. ఇంకా భర్త బల్లదగ్గర కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నాడు.

"నాకు నిద్రొస్తోంది" అని చెప్పి, మంచం మీద వాలింది విమల—గంటం గడిచింది!

ఉలిక్కిపడి లేచింది ఆమె. గాలి విపరీతంగా వీస్తోంది. కిటికీలు కొట్టుకుంటున్నాయి. దోమ తెరలు, కిటికీ తెరలు, వూగుతున్నాయి.

విమల కళ్లు తెరచి చూసింది. ప్రక్కనే పాప వున్నది. నిశ్శబ్దంగా నవ్వుతూ, కాళ్ళు చేతులు వూగించి ఆడుకుంటోంది. పాప ముఖంలో కళ చూసేసరికి, విమల హృదయం ఉప్పొంగింది.

"నా తల్లే, నన్ను లేపకుండా "ఆడుకుంటున్నావ్ నవ్వుతూనూ" అని ముద్దెట్టుకుని, పాప కళ్ళల్లోకి చూసింది.

ఏమిటో జ్ఞాపకం వస్తోంది నిశ్శబ్దంగా నిర్మలంగా నవ్వే యీ చిన్నారిని చూస్తే—పదేళ్ళక్రితం ఒక రాత్రి భర్త ముఖాన నవ్వు—తను వ్రాసుకుంటుంటే నిద్రలోంచి లేచి, తన వంక చూసి నవ్వలేదూ ఆయన? అదే నవ్వు!

బాధగా లేచి, అలమారులో పాల సీసా తీసింది విమల. ఆనందరావు వ్రాసుకుంటున్నాడు యింకా.

"చూడండి." ఆనందరావు చూడలేదు. "ఏమిటి?" అన్నాడు. విమల పాలు కలుపుతోంది. అతను ఏదో విమర్శ వ్రాసుకుంటున్నాడు. ఏమిటో బాధగా, కసిగా, చీకాకుగా వుంది విమల మనస్సు.

ఆనందరావు కలం బల్లమీద పెట్టి వ్రేళ్ళు విరుచుకున్నాడు. "ఏమిటంటావు?" అన్నాడు.

"మరి—నేను పదేళ్ళ క్రితం ఒక కథ వ్రాశాను. జ్ఞాపకముందా?" అన్నది.

ఆనందరావు వేళ్ళు విరుచుకున్నాడు. "ఒకటేం? చాలా వ్రాశావు. ఏం?" అన్నాడు అతనికి జ్ఞాపకంకూడా లేదు తనకంత ముఖ్యమైన సంఘటన.

"కాదు. అన్నీ కాదు. ఒక చక్కని కథ వ్రాశాను. ప్రమీలాదేవి ప్రణయగాథ అని"

ఆనందరావు నవ్వాడు. "ఔను వ్రాశావు. ఏమైంది? మళ్ళ వ్రాయాలనిపిస్తోందా? వ్రాసుకో."

విమల మనస్సులో ఎక్కడో అణిగిపోయి, నిద్రిస్తున్న ఆస్మృతి మేల్కొన్నది. ఆ రాత్రి, నీలం దీపం, పారిజాతాలు, భర్త మునివ్రేళు—అన్నీ లీలగా, బాధగా ఆమె స్మృతిపథంలో కనిపించాయి. నీలిపొగలు అందంగా లేచి మబ్బులో గాలిలో కలిసిపోయినట్టుగా.

"ఆ కథ—అది. చింపేయించేరుకదూ మీరు!" తనుమళ్ళీ వ్రాయలేని ఆ కథ—దానిమీద ప్రేమ, మమకారం లేస్తోంది. ఆమె హృదయంలో.

"ఔను విమలా, నీమంచికోసమే చింపేయమన్నాను. ఇప్పుడేమైంది! మళ్ళీ వ్రాసుకో."

ఈ విమర్శకుడు క్షమార్హుడేనా! తను ఎన్ని కథలు వ్రాస్తేనేం?—తను మనస్ఫూర్తిగా ఉత్తమమనుకుని, ఆప్యాయంగా చూసుకున్న ఆ కథ—మళ్ళీ తనకలం వ్రాయలేదు ఆ కథని.

విమల నీరసంగా నవ్వింది—"నిజమే. నాకు తోచనేలేదుసుమండీ యీ ఆలోచన" అన్నది.

పాలబుడ్డీ తీసుకుని, పాపని వళ్ళో పెట్టుకుంది. ఆ కథ ప్రచురితమైతే, తనకి కొంత కీర్తి—యిప్పుడు వచ్చిన దానికంటే విశిష్టమైనది రాకపోయినదా? విషాదాంత ప్రణయకథల్లో తను వ్రాసిన కథకూడా గణనీయంగా ఉండకపోయేదా? భర్త ఎంత ఉత్తమ విమర్శకుడైతేమాత్రం యీ ఒక్క విషయంలో పొరబడివుండకూడదా?

ఆరోజుల్లో తనని అల్లా మంత్రించి, ముగ్ధురాలిని చేసి, చెప్పినదల్లా చేయించే శక్తి వుండేది అతనికి. ఇప్పుడు మాత్రం—?విమల నీరసంగా నవ్వుకుంది ఎప్పుడూ అంతే.

పాప ముంగురులు సవరిస్తూ, బరువుగా మూసుకుపోయే రెప్పలెత్తి భర్తవంక చూసింది విమల. ఆనందరావు చూపులో జాలి—కొంచెం పశ్చాత్తాపం?—కనుపించాయి ఆమెకి.

అతని పశ్చాత్తాపం ఏమి చేయగలదు? పది మంది సంతానం కలిగినా, ఏనాడో ఖరణించిన శిశువుమీది తల్లి మమకారంలాంటిది—చిరిగిపోయిన ఆకథ మీది ప్రేమ.

కళ్ళుమూసుకుని "అబద్ధం. మళ్ళీ వ్రాసుకోలేను—ఎన్నటికీ వ్రాసుకోలేను" అనుకుంది సన్నగా విమల. ★


# తరచుగా మూత్రం వెలువడుచున్నదా?

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలిప్రమాదకరమైన చిహ్నము శరీరాన్ని గుల్లచేయడమే కాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిష్టగించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేంమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానీవైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. మూత్రములో పంచదార, పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 8 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A. P. W.)

P. O. Box No 587, Calcutta.